చట్టాలపై అవగాహన సదస్సు

ఎదులాపురం, ఆగస్టు 14 : మహిళా సాధికారత కేంద్రం సంకల్ప్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ 100 డేస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మీవాడ, జైజవాన్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు హెల్త్ న్యూట్రిషన్స్‌తో పాటు చట్టాలు, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, కృష్ణవేణి, ఆశకార్యకర్త లక్ష్మి, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులను కళాశాలకు పంపండి

నేరడిగొండ, ఆగస్టు 14 : కళాశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు విద్యార్థులు కళాశాలకు రావడం లేదని అధ్యాపకులు తెలిపారు. బుధవారం వడూర్ గ్రామంలో గ్రామ పెద్దలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సమావేశం ఏర్పాటు చేశారు. కళాశాలలో చదువుతున్న గ్రామ విద్యార్థుల హాజరుశాతం తక్కువగా ఉందని పేర్కొన్నారు. పిల్లలను తప్పకుండా కళాశాలకు పంపాలని అధ్యాపకులు సుజాత, స్వామి, నాగోరావ్, అనిల్ సూచించారు. గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

16న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు

ఎదులాపురం, ఆగస్టు 14 : పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠంలో సనాతన సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 311 మంది ముత్తైదువులతో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించనున్నట్లు సిద్ధాంతి చికిలి వెంకటేశ్వర శాస్త్రి తెలిపారు. ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో బుధవారం సమితి సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్రతం పూజా సామగ్రి మొత్తం సమితి తరపున ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి మాధవ్, సభ్యులు రేణిగుంట రవీందర్, పడకంటి సూర్యకాంత్, కొత్తపెల్లి సంజీవ్, మహిళా సభ్యులు మాలతి, నిర్మల, రమ, రాజశ్రీ, కల్యాణి పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేయాలి

బోథ్, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని రైల్వే బోర్డ్ మెంబర్ జీవీ రమణ అన్నారు. బుధవారం బోథ్‌లోని మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. పట్టణంలోని వీధుల గుండా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పిడుగు అశోక్ రెడ్డి, మండలాధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, మాజీ మండలాధ్యక్షుడు సుభాష్ సూర్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్, భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, బీజేవైఎం జిల్లా మండల నాయకులు రంజిత్, సుందల్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

భీంపూర్, ఆగస్టు 14 : గోముత్రి, అంతర్గాం గ్రామాల్లో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రతినిధులు నారాయణ, రామారావు, ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుభీర్, ఆగస్టు 14 : మండలంలోని పల్సి, తదితర ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఏబీవీపీ భైంసా పట్టణ కార్యదర్శి సలాయి సాయికిరణ్ విద్యార్థులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వణికిస్తున్న వైరల్ ఫీవర్

జ్వరంతో ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు వచ్చిన రోగులు

- ప్రభుత్వ దవాఖానకు రోగుల తాకిడి
- బెడ్స్ సరిపోక ఇబ్బందులు

ఖానాపూర్, ఆగస్టు 14 : ఖానాపూర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వైరల్ ఫీవర్ ప్రజలను వణికిస్తున్నది. పరిసరాల్లో శుభ్రత లోపంతో దోమలు విజృంభించడం వల్ల ప్రజలు విషజ్వరాలు, దగ్గు, జలుబు, కీళ్ల నొప్పుల బారిన పడుతున్నారు. బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ దవాఖానకు రోగుల తాకిడి కనిపించింది. రోగులకు 50 బెడ్లు ఉండగా అవి సరిపోక ఒకే బెడ్‌మీద ఇద్దరిని పడుకోబెట్టి సిబ్బంది వైద్యం అందిస్తున్నారు. రక్తకణాలు తగ్గిపోవడంతో డెంగీ కేసులు పెరుగుతున్నట్లు పేర్కొంటున్నారు. నిత్యం ఓపీకి 50 నుంచి 60 మంది సీజనల్ వ్యాధులతో బాధపడుతూ దవాఖానకు వస్తున్నారు. బెడ్స్ సరిపోక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని అధికారులు చొరవ తీసుకొని 100 పడకలు ఏర్పాటు చేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

జోగు రామన్నను విమర్శించడం సరికాదు

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్

ఎదులాపురం, ఆగస్టు 14 : కాంగ్రెస్ నాయకులు మాజీమంత్రి జోగు రామన్నను విమర్శించడం మాని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ప్రజలకు ఏమి చేస్తుందో నిరూపించి చూపెట్టాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన మోసపూరితమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి ఐటీ పారిశ్రామిక రంగాలకు గట్టి పునాది వేశారన్నారు. ఇప్పటి వరకు 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు. రైతుబంధు రాలేదు, ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ.2500, రూ.4వేలు పింఛన్‌తో పాటు తులం బంగారం వంటి హామీలపై కాంగ్రెస్ ఒంటెద్దుపోకడలకు వెళ్లిందని దుయ్యబట్టారు. చెప్పింది చేయలేని కాంగ్రెస్ నాయకులు స్థానిక నేత జోగు రామన్నను విమర్శించడం మానుకొని ఆదిలాబాద్‌కు చేసే కార్యక్రమాలపై ప్రజానీకానికి తెలియజేయాలని హెచ్చరించారు కార్యక్రమంలో నాయకులు రాజు, సతీశ్, నవత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: నివాళులర్పిస్తున్న జాన్సన్ నాయక్, మాజీ మంత్రి రామన్న, ఎమ్మెల్యే జాదవ్ అనిల్

మాజీమంత్రికి పరామర్శ

ఖానాపూర్/జైనథ్, ఆగస్టు 14 : ఆదిలాబాద్ జిల్లా దీపాయిగూడ గ్రామంలో మాజీమంత్రి జోగు రామన్న అన్న పోతారెడ్డి ఇటీవల మృతి చెందాడు. బుధవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. పోతారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు, దీపాయిగూడ సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 14 : నిర్మల్ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని జిల్లా మాద్యమిక విద్యాశాఖ అధికారి పరశురాం అన్నారు. బుధవారం నిర్మల్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న నషాముక్త భారత్ అభియాన్ ప్రారంభించి ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహికంగా ప్రతిజ్ఞను నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూఫిషన్ సుల్తానా, తుకారాం, సీడీపీవో నాగమణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

నేరడిగొండ, ఆగస్టు14 : మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు బానిస కావొద్దని హెడ్ కానిస్టేబుల్ దేవీదాస్ అన్నారు. బుధవారం మండలంలోని తేజాపూర్, రాజులతండా, బుద్ధికొండ గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎదులాపురం, ఆగస్టు 14 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్ కళాశాలలో జిల్లా సంక్షేమ అధికారి సబిత మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్‌బేగం, డాక్టర్ దేవీదాస్ దేశ్‌పాండే, వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు విజయ బాబు, సభ్యులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తలమడుగు: చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు, ఆగస్టు 14: మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ తలమడుగు, తాంసి మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.6,80,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తలమడుగు, ఆగస్టు 14: మండలంలోని రుయ్యాడి గ్రామానికి గోక సంజీవ్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ జాదవ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. వారి వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నిపాని గ్రామస్తులు

భీంపూర్, ఆగస్టు 14 : భీంపూర్ మండలం నిపాని గ్రామస్తులు బుధవారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమస్యలు వివరించారు. గొల్లఘడ్ వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు అవసరం గురించి విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రతి సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రైతులు, కులవృత్తుల వారు, బీఆర్ఎస్ నాయకులు స్వామి, కేమ రాజన్న ఉన్నారు.

జాతీయ జెండా అందజేత

నేరడిగొండ, ఆగస్టు 14 : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు జాతీయ జెండా, మెమెంటోను తపాలా శాఖ అధికారులు బుధవారం నేరడిగొండలో అందజేశారు. ఇక్కడ జిల్లా తపాలాధికారి దేవి రెడ్డి సిద్ధార్థ, జిల్లా తపాలా బ్యాంకు అధికారి రాజేశ్, నేరడిగొండ తపాలాధికారి మహేశ్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నేరడిగొండ, ఆగస్టు 14 : వాంకిడి గ్రామస్తులు నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను శాలువాతో సన్మానించారు. రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఇటీవల ఎమ్మెల్యే మంజూరు చేయించడం హర్షణీయమని పేర్కొన్నారు. దీంతో ఇక్కడి చాలా గ్రామాలకు విద్యుత్ సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులపై విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు నజీర్, అనిల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ ఉన్నారు.

షీటీం సేవలపై అవగాహన

నిర్మల్ అర్బన్, ఆగస్టు 14 : సమాజంలో మహిళలకు తగిన గుర్తింపే కాకుండా వివిధ రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని, ఎల్లప్పుడు వారికి రక్షణగా నిలిచినట్లయితే అగ్రస్థానానికి సులభంగా చేరుకుంటారని షీటీం ఎస్ఐ పర్‌సీస్ అన్నారు. బుధవారం నిర్మల్‌లోని ప్రియదర్శిని నగర్ కాలనీలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నిర్మల్ అర్బన్, ఆగస్టు 14 : నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

108లో ప్రసవం..తల్లీబిడ్డ క్షేమం

సారంగాపూర్, ఆగస్టు 14 : 108లో మహిళ ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన అశ్వినికి మంగళవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది వెళ్లి ప్రసవేదన భరిస్తున్న తల్లిని వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. తల్లీబిడ్డను ప్రభుత్వ మాత శిశువు దవాఖానకు తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు. పైలెట్ ప్రభాకర్, సంతు జ్ఞానేశ్వర్‌కు మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు వికాసం పుస్తకాలు అందజేత

లక్ష్మణచాంద, ఆగస్టు 14 : రూంటూ రీడ్ అనే స్వచ్ఛంద సంస్థ అందజేసిన తెలుగు వికాసం పుస్తకాలను బుధవారం వడ్యాల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు అశోక్‌వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులలో పఠన, లేఖన, మౌఖిక అభివృద్ధి స్థాయి సాధించడానికి ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రూం టూ రీడ్ బ్లాక్ కోఆర్డినేటర్ గోవర్ధన్ నాయుడు, సీఆర్పీ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆంద్ ఆదివాసీ సంఘం సభ్యులు

ఇంద్రవెల్లి, ఆగస్టు 14 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించే పూలాజీబాబా జయంత్యుత్సవాలకు నిధులు మంజూరు చేయాలని ఆంద్ ఆదివాసీ సంఘం నాయకులు బుధవారం ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలాజీబాబా జయంత్యుత్సవాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, ఆంధ్ ఆదివాసీ సంఘం నాయకులు ఇంగ్లే కేశవ్‌రావ్, ముకాడే విష్ణు, కరాడే మారుతి, బందుకే ప్రహ్లాద్, శ్యామ్‌రావ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

దస్తురాబాద్, ఆగస్టు 14 : దస్తురాబాద్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ బుధవారం 11 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు కొండమా చార్యులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మాజీ ఎంపీపీ సింగరి కిషన్ రచించిన దేశ భక్తి పాట సీడీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కృష్ణ రత్న ప్రకాశ్

తాంసి, ఆగస్టు 14: తాంసి(బీ) బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ తెలిపారు. అధ్యక్షుడిగా సౌదరి లింగన్న, ప్రధాన కార్యదర్శిగా కమ్మరి కల్యాణ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రజినీకాంత్ రెడ్డి, మహేశ్, విలాస్, రాజశేఖర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, అశోక్, సృజన్ రెడ్డి, సాయి, రాహుల్ రెడ్డి, ఆశన్న పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

లక్ష్మణచాంద, ఆగస్టు 14 : మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వారి వివరాల ప్రకారం.. బుధవారం పొట్టపెల్లి(కే) గ్రామంలోని రైస్‌మిల్లుపై దాడి చేశారు. రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 222 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని నిర్మల్ ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించగా, పట్టుకున్న వాహనాన్ని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడిలో విజిలెన్స్ సీఐ ప్రశాంత్‌రావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కార్తిక్ రెడ్డి, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోండి

కుభీర్, ఆగస్టు 14: శుభకార్యాలు, విహార యాత్రలకు పది శాతం రాయితీపై ఆర్టీసీ అందించే బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భైంసా డిపోకు చెందిన మండల వీబీవో సుధాకర్‌బాబు కోరారు. బుధవారం మండలంలోని పార్డి(కే), మాలేగాం, అంతర్ని, పల్సి గ్రామాల్లో రాయితీ బస్సు సౌకర్యంపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులు అందజేశారు. బీఆర్ఎస్ మండల నాయకుడు డాక్టర్ కుబ్రె రాజన్న, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సిర్పెల్లి(హెచ్)లో ఆయుర్వేద వైద్యశిబిరం

కుభీర్, ఆగస్టు 14: సిర్పెల్లి (హెచ్) గ్రామంలో బుధవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సంతోష్‌కుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన ఆయుర్వేద మందులు అందజేశారు. మాజీ సర్పంచ్ పబ్బు రాజేందర్, బీఆర్ఎస్ మండల నాయకుడు డాక్టర్ కే రాజన్న, పంచాయతీ కార్యదర్శి అజీజ్, వీడీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌పటేల్, మాజీ సర్పంచ్ దత్తురాం పటేల్, అంగన్‌వాడీ టీచర్ రాధ, ఆశకార్యకర్త భాగ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నర్సాపూర్ (జీ), ఆగస్టు 14: నర్సాపూర్(జీ) పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారిపై ఎస్ఐ హన్మండ్ల ఆధ్వర్యంలో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరిగా అమర్చాలని సూచించారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

ఎదులాపురం, ఆగస్టు 14 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్ ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జే సంగీత బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన డాక్టర్ ఆచ్చి శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సీనియర్ అధ్యాపకురాలు జే సంగీతను నియమిస్తూ కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు సన్మానించి అభినందించారు.

ఘనంగా అఖండ భారత్ సంకల్ప దివస్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 14 : నిర్మల్‌లోని బుధవార్‌పేట్ కాలనీలో హిందూ వాహిని ఆధ్వర్యంలో బుధవారం అఖండ భారత్ సంకల్ప దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతమాత చిత్రపటం వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో హిందూ వాహిని పట్టణ అధ్యక్షుడు పవన్, కందుల ముఖేశ్, మనోజ్, మహేశ్, బద్రి సాయి పాల్గొన్నారు.

గుడుంబా కేసులో నలుగురి బైండోవర్

నేరడిగొండ, ఆగస్టు 14 : గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న నలుగురిని తహసీల్దార్ ఎంఏ కలీం ఎదుట హాజరు పరిచినట్లు ఎక్సైజ్ శాఖ అధికారి మంజుల తెలిపారు. వాగ్దారి గ్రామానికి చెందిన జాదవ్ ఉత్తమ్, మాట్లొద్ది గ్రామానికి చెందిన ఆడె నిర్మల, చౌహాన్ సునీత, లింగట్ల గ్రామానికి చెందిన జాదవ్ రమేశ్ గుడుంబాతో పట్టుబడడంతో వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మళ్లీ గుడుంబా తయారు చేసిన, విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వారిని హెచ్చరించారు.

వైద్యుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలి

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న వైద్యులు

ఎదులాపురం, ఆగస్టు 14 : కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో బుధవారం రాత్రి నిరసన కార్యక్రమం చేపట్టారు. కొవ్వొత్తులు వెలిగించి వైద్యురాలికి నివాళులర్పించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దస్నాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుమలత మాట్లాడుతూ వైద్యుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలి డిమాండ్ చేశారు. హత్య కేసుల్లో నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అశోక్, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, హేమలత ప్రకాశ్, శ్యామల, అరుణ, సాయికృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలి

ఎదులాపురం, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారె అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరేడ్ గ్రౌండ్‌తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ ఫొటోను పెట్టే విధంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలన్నారు. సమావేశంలో బాబు జగ్జీవన్ జిల్లా అధ్యక్షుడు మల్లెల స్వామి, నాయకులు లింగంపల్లి రాజేశ్వర్, గజ్జల విలాస్ పాల్గొన్నారు.

పనులకు అనుమతించాలి

ఇచ్చోడ(సిరికొండ), ఆగస్టు 14 : ఏజెన్సీ గ్రామాల్లో అటవీ శాఖాధికారులు పనులకు అనుమతించాలని సిరికొండ మండలం రిమ్మ మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్ బుధవారం ఉట్నూర్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాను కలిసి వినతిపత్రం ఇచ్చారు. పరిసరాల్లో బురద ఉన్న చోట మొరం కూడా వేయడం లేదన్నారు. పాత బోర్ బావి నీటి కోసం బండిని తీసుకువస్తే ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. రెవెన్యూ భూమిలో గ్రామంలో ఒక్కొక్కరికి 30 నుంచి మామిడి చెట్లు తీసుకొస్తే పెట్టనివ్వకుండా ఆపేశారన్నారు. ఇక్కడ హీరాలాల్ పటేల్, గుణవంత్ పటేల్, షేక్ ఇమామ్, నాగురావ్, కారోబార్ ప్రభు, మాధవరావ్ ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కళాకారులు

ఇచ్చోడ, ఆగస్టు 14 : హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవాలకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నుంచి పిలుపు రావడంతో బుధవారం మండలంలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘం కళాకారులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అభిమ